'వార్త'కు స్పందన

## చింతల చెరువు, జల్లికుంట ఆక్రమణలపై విచారణకు ఆదేశం

**హత్నూర,ఫిబ్రవరి 27,(ప్రభాతవార్త):** వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం నాడు వార్త దినపత్రికలో ప్రచురితమైన ఆక్రమణలు జల్లికుంట అనే శీర్షిక ప్రచురితమైన విషయం తెలిసిందే. దినికి స్పందించిన ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ మురళీధర్ రావు మాట్లాడుతూ హత్నూర మండలం చింతల్ చెరువు గ్రామ పరిధిలోని జల్లికుంటలో ఆక్రమణలపై విచారణకు ఆదేశించామని, ఈ విచారణ అనంతరం శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. చెరువులు, కుంటలను ఎవరు ఆక్రమించిన వదిలే ప్రసక్తి లేదని, కఠినంగా వ్యవహరిస్తామని ఎఈ మురళీధర్‌రావు అన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## బండి సంజయ్ యాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికం

**-బిజెపి ఓబిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి**

**మర్కుక్, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):** ఎంపి బండి సంజయ్ విజయ సంకల్ప యాత్రను అడ్డుకోవడంతోపాటు బిజెపి నాయకులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం అప్రజాస్వామికమని జిల్లా ఓబిసి విభాగం ఉపాధ్యక్షుడు గర్నెపల్లి కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం ఆయన మర్కుక్ మండలంలోని గణేష్‌పల్లిలో విలేకరులతో మాట్లా డుతూ పదేళ్ల పాలనలో ప్రధానమంత్రి నరేంద్రమోడి చేపట్టిన పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై జిల్లాలోని హుస్నాబాద్ నియోజక వర్గంలో బిజెపి ఎంపి బండి సంజయ్ విజయ సంకల్ప యాత్ర చేపడు తున్నారని, ఇది జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు విజయ సంకల్ప యాత్రను అడ్డుకుని దాడులకు పాల్పడడం సరికాదన్నారు. ఆరు గ్యారంటీ లను అమలు చేయలేకనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, మోదీ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

## బాల్యవివాహాలను అడ్డుకునే బాధ్యత అందరిది

**-పుస్తకావిష్కరణలో జిల్లా కలెక్టర్**

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** బాల్య వివాహాలను అడ్డుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో యూనిసెఫ్ ఢిల్లీ శాఖ ఆధ్వర్యంలో బడి మానేసిన కిషోర బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, బాల్య వివాహాల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన 6 పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. పుస్తకాలను జిల్లాలోని ప్రతి గ్రామానికి ఒకటి చొప్పున అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యూనిసెఫ్ ఢిల్లీ జైరుషి లింగో, జలీమ్ డి తాప్సీ, రాష్ట్ర బృంధం సభ్యులు మురళి, దావిద్, జిల్లా మహిళా సంక్షేమ అధికారి లలిత కుమారి, సిడబ్ల్యూసి వెంకటేశం, సిడిపిఓ రేణుక, డిసిపిఓ రత్నం, లింగం తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఈనెల 28 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు రాసే విద్యార్థులు అత్మవిశ్వాసంతో రాయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు సూచించారు. మంగళవార ం అయన మాట్లాడుతూ కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇ ంటర్ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్‌కు పునాది లాంటిందన్నారు. పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని అకాంక్షించారు. సిద్దిపేట జిల్లా విద్యార్థులకు అయన అల్ ది బెస్ట్ చెప్పారు.

### 'గృహజ్యోతి'కి జోగిపేట పరిధిలో 62 వేల గృహ విద్యుత్ వినియోగదారులు : డిఇ

**జోగిపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** జోగిపేట సబ్ డివిజన్ పరిధిలో మొత్తం 62 వేల గృహ విద్యుత్ వినియోగదారులను ప్రభుత్వం అమలుచేస్తున్న గృహజ్యోతి పథకం కింద అర్హులుగా గుర్తించినట్లు జోగిపేట ట్రాన్స్‌కో డిఇ శ్రీనివాస్ తెలిపారు. డివిజన్ పరిధిలో మొత్తం 82 వేల గృహ విద్యుత్ వినియోగదారులున్నారని ఆయన పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో అందోలు, చౌటకూరు, హత్నూర, కల్హేర్, కంది, మనూరు, నాగల్‌గిద్ద,సిర్గాపూర్, నారాయణఖేడ్, నిజాంపేట, పుల్కల్, వట్‌పల్లి మండలాలు ఉన్నారని, ఇందులో ఆధార్‌కార్డు, తెల్ల రేషన్‌కార్డు ఉన్న వాటిని మీటర్లతో లింక్ చేయటం జరిగిందని ఆయన తెలిపారు. గృహజ్యోతి కింద గుర్తించినవాటిలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఆ పథకం వర్తింప చేయనున్నట్లు తెలిపారు. ఇంకా కొంతమంది ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు మీటర్ నెంబరుతో లింక్ చేసుకోలేదని, అందుబాటులో లేని వాళ్లు ఇంకా కొంతమంది ఉన్నారని తెలిపారు. అలా మిగిలిపోయినవారు ఇప్పటికీ కార్యాలయానికి వచ్చి మీటర్ నెంబరుతో ఆధార్, రేషన్‌కార్డు అనుసంధానం చేసుకోవచ్చని అన్నారు. కొన్ని కనెక్షన్లకు సంబంధించి పొరపాట్లు జరిగిఉంటే వాటిని కూడా సరిచేస్తామని తెలిపారు. అంతేకాకుండా గృహ వినియోగదారులు తమ ఫోన్ నెంబర్‌ను లింక్ చేసుకోవచ్చని, దీని వల్ల విద్యుత్ బిల్లుతోపాటుగా కరెంటు సరఫరాలో అంతరాయానికి సంబంధించిన సమాచారం కూడా ముందుగానే వస్తుందని పేర్కొన్నారు. గృహజ్యోతి కింద అర్హులై ఉండి గుర్తించిన జాబితాలో లేకపోతే ఇబ్బందిపడాల్సిన అవసరం లేదని, అలాంటివారు తమ కార్యాలయంలో సంప్రదిస్తే వారికి సంబంధించి ఆధార్ కార్డు, రేషన్‌కార్డు వివరాలు తీసుకొని లింక్ చేయటం జరుగుతుందని తెలిపారు. మిగిలిన ఇరవై వేల విద్యుత్ వినియోగదారుల్లో ఒకటికన్నా ఎక్కువ సర్వీసులు కలిగి ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఇకపోతే గుర్తించిన 62వేల విద్యుత్ వినియోగదారుల్లో కూడా అనర్హులుంటే వారిని జాబితానుంచి తొలగించటం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఏడిఇ శ్రీనివాస్, ఏఇ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### పెద్దమ్మతల్లి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



పెద్దమ్మతల్లి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**కొల్చారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో రెండు రోజులుగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతలక్ష్మారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కళ్యాణ మహోత్సంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉత్సవాలకు చేరుకున్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డిని ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

**చిన్న ఘనపూర్ ఆలయ వార్షికోత్సవంలో...**

మండల పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయా కార్యక్రమల్లో కార్యనరకమంలో జడ్పిటిసి మేఘమాల సంతోష్, ఎంపిపి అధ్యక్షులు కోరబోయిన మంజుల కాశీనాథ్, మంల బిఆర్ఎస్ అధ్యక్షులు రాంపల్ల గౌరి శంకర్ గుప్త, సూరెగారి నరేందర్‌రెడ్డి, యాదగిరి, నాయకులు చెంగిటి పోచయ్య, నెల్లి రాజు గోవర్ధన్‌రెడ్డి, సోమ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

### హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి : ట్రాఫిక్ సిఐ

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుందని ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. మంగళవారం ప్రజ్ఞాపూర్‌లో ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని, బస్సులకు, మిగతా వాహనాలకు తావు ఇవ్వాలని అన్నారు. ఆటో డ్రైవర్లు వరుస క్రమంలో పెట్టుకొని అందరూ కలిసి మెలసి ఉండాలన్నారు. డబ్బులకు కక్కుర్తిపడి ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడుపవద్దని, అలా నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ కుమార్, ట్రాఫిక్ కానిస్టేబుల్ శేఖర్‌రెడ్డి, మహేష్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

◆ పరీక్షల నిర్వహణకు పకడ్బంధీ ఏర్పాట్లు ◆ 44 కేంద్రాలలో పరీక్షలు రాయనున్న 20,949 మంది విద్యార్థులు



పరీక్ష కేంద్రంలో హాల్‌టికెట్ నెంబర్లు వేస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు పకడ్బంధీ ఏర్పాట్లు చేశారు. నిఘా నీడలో పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ నెల 28 నుంచి మార్చి 14 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షాల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 44 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వరకు పరీక్ష నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 44 పరీక్షా కేంద్రాలలో 20,949 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మొదటి సంవత్సరంలో 9,831 ద్వితీయ సంవత్సరంలో 11,118, వొకేషనల్‌లో 5,396 మంది విద్యార్థులు పరీక్షాలు రాయనున్నారు. జవాబు పత్రాలను ఎప్పటికప్పుడు ఆయా కేంద్రాల నుంచి జిల్లా డిఆర్‌డీసీకి తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ పర్యవేక్షణలో హైపవర్ కమిటీని ఏర్పాటుచేశారు. రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలతోపాటు ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్,డిపార్టుమెంట్ అఫీసర్‌ను నియమించారు.

**నిమిషం ఆలస్యమైతే అనుమతి లేదు...**

విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అనుమతించేదిలేదని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభమై 12 గంటలకు వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు 8.30 నిమిషాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు...**

జిల్లాలోని పరీక్షలు నిర్వహించే 44 కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ అనురాధ తెలిపారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని అదేశించారు. పోలీసుస్టేషన్ నుంచి పరీక్ష పత్రాలు పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లే సమయంలో కానిస్టేబుల్ ఎస్కార్ట్‌గా ఉండాలని అదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు ఒక గంట ముందుగానే చేరుకోవాలన్నారు. ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సీపీ సూచించారు.

# భారత్‌ను నెంబర్‌వన్ దేశంగా తీర్చిదిద్దిన ఘనత మోడీదే

రామాయంపేట విజయ సంకల్ప యాత్రలో బిజెపి నేత, హుజూరాబాద్ మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



మాట్లాడుతున్న ఈటల రాజేందర్

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ప్రపంచ దేశాలతో పోటీగా భారతదేశాన్ని నెంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందని, అందుకు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి ఓటు వేసి ముచ్చటగా మూడోసారి ఆయనను ప్రధానమంత్రిగా గెలిపించుకోవాలని బిజెపి రాష్ట్ర నేత, హుజూరాబాద్ మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ చేపట్టిన విజయ సంకల్ప యాత్ర రామాయంపేట మున్సిపాలిటీకి చేరుకుంది. పట్టణ శివారులోకి చేరుకున్న యాత్రకు స్థానిక బిజెపి నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. యువకుల బైక్‌ర్యాలీ, గిరిజన మహిళల నృత్యాలు, బోనాలు, డప్పుచప్పుళ్ల మధ్య నాయకులకు గజమాలతో ఘనస్వాగతం పలికారు. సిద్దిపేట రోడ్డు గుండా వివేకానంద సర్కిల్ చేరుకొని అక్కడనుండి నల్లపోచమ్మ దేవాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నో సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రధాని నరేంద్రమోడీని మరొక్కసారి దీవించాలన్నారు. రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. నేడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామిలిచ్చి మరిచారన్నారు. పింఛన్లు 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని మాట తప్పడం, వికలాంగులకు 6వేలు, రైతులకు ఒక ఇంటికి 2500 రూపాయలు, గృహలక్ష్మి పథకాలు ఎక్కడకు వెళ్లాయని ఆయన ప్రశ్నించారు. ఆలోచిస్తే కేసీఆర్‌కంటే రేవంత్ రెడ్డి అతిపెద్ద మోసకారి అని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలలో బిజెపికి ఓటు వేయాలని కోరారు. రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ మాట్లాడుతూ పదేళ్ల పాలనలో దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని అన్ని వర్గాల వారికి సమ న్యాయం జరిగిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని, మరోసారి బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు నందారెడ్డి, కరణం పరిణీత, పంజా విజయ్‌కుమార్, లక్ష్మీనర్సయ్య, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, నవాత్ రాజేంద్ర ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్వర్‌లో ఎల్లమ్మకు బోనాల ఊరేగింపు

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మండలంలోని చిల్వర్ గ్రామంలో మంగళవారం శ్రీఎల్లమ్మతల్లి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామంలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవంలో అమ్మవారికి బోనాల ఊరేగింపుగా తీసుకుపోయి అమ్మవారికి సమర్పించారు. గ్రామంలో నిర్వహించిన ఉత్సవాల్లో గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొనడంతో గ్రామం అమ్మవారి నామస్మరణతో మారుమ్రోగింది. గ్రామస్థులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు.



చిల్వర్‌లో ఎల్లమ్మ తల్లికి బోనాలు ఊరేగిస్తున్న దృశ్యం

# రాత్రి, పగలు రాజ్యమేలుతున్న ఇసుక మాఫియా

### పట్టించుకోని అధికారులు

**చేర్యాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

ఇసుక బకాసూరులు అక్రమంగా ఇసుకను తోడేస్తున్నారు. గ్రామాలు పచ్చని పొలాలతో కళకళలాడాలంటే సాగునీటి వసతి తప్పనిసరి వర్షాలు సమృద్ధిగా కురిసినా బోరు, వ్యవసాయ బావుల వాడకంపైనే చేర్యాల ప్రాంత రైతాంగం ఆధారపడివుంది. అలాంటి బోరుబావులు, వ్యవసాయ బావులకు నీటిని అందించే వాగులే కీలకం, ప్రతీ వర్షాకాలంలో వాగుల్లోకి వరదల ద్వారా కొట్టుకువచ్చిన ఇసుక పెద్దమొత్తంలో పేరుకుపోయి భూగర్భ జలాల పెంపునకు సహకరిస్తాయి. ఇసుకతో కళకళలాడాల్సిన వాగులు ఖాళీ అయిపోయి మొరంగడ్డలతో బోసిపోతున్నాయి. ఇసుక తరలింపును ఒక వ్యాపారంగా చేసుకుని కొందరు వ్యక్తులు లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. వ్యవసాయ పనులకు వినియోగించాల్సిన ట్రాక్టర్లను నిబంధనలను అతిక్రమించి వ్యాపార అవసరాలకు వాడుకుంటున్నా సంబంధిత అధికారులు పటించుకోకపోవడం విచారకరం. చేర్యాల ప్రాంతంలో ఇసుక రవాణాచేసే ట్రాక్టర్లన్నీ వ్యవసాయ పనుల కోసం కొనుగోలు చేసినవే, కాని వాటిలో కొన్ని ట్రాక్టర్లు మాత్రం యధేచ్ఛగా అటు వ్యవసాయానికి ఇటు ఇసుక రవాణాను మంచి దందాగా ఎంచుకొని దర్జాగా వాడుకుంటున్నారు.

**ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలింపు...**

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. చేర్యాల మండలం కడవేర్గు గ్రామ వాగు నుండి రాత్రి, పగలు అనే తేడా లేకుండా చుట్టు పక్కల గ్రామాలకు యధేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారని రాత్రివేళల్లో ట్రాక్టర్ల శబ్ధానికి నిద్రపోలేకపోతున్నామని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వాగులు ఇసుకతో కళకళలాడాల్సి ఉండగా మొరంగడ్డలతో ఒట్టిపోతున్నాయి. ఇసుక తరలింపుపై అధికారులు అంతా తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



వాగులోంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న దృశ్యం

**రోజుకు 5 ట్రిప్పులు.. ట్రిప్పుకు 4వేలు...**

వాగుల్లోని ఇసుకపై కన్నేసిన కొందరు వ్యక్తులు ట్రాక్టర్ల ద్వారా తరలించి వేలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. నెలరోజులకు కొందరు ఇసుక విక్రయదారులు రూ.లక్షల్లో సంపాదించడంతోపాటు అప్పులుచేసి మరి ట్రాక్టర్లను కొనుగోలు చేసుకుంటున్నారు. చేసిన అప్పులు రెండు, మూడు నెలల్లోనే తీర్చుకుంటూ మరిన్ని డబ్బులు సంపాదించుకుంటున్నారు. ఒక ట్రాక్టరు రోజుకు 4నుండి 6 ట్రిప్పుల వరకు ఇసుకను రవాణా చేస్తున్నారని దీంతో ఏ ధరకైనా కొనుగోలు చేసుకేందుకు నిర్మాణదారులు వెనుకాడకపోవడంతో వారి బలహీనతను ఆసరా చేసుకున్న కొందరు ఇసుక రవాణాదారులు నాణ్యత లేని ఇసుకను విక్రయిస్తున్నారు. చేసేదేమి లేక అదే ఇసుకను గృహనిర్మాణాలకు వినియోగించుకుంటున్నారు. నాణ్యత తక్కువైనప్పటికి ధర మాత్రం విఫరీతంగా పెంచేస్తున్నారు. ఒక్కో ట్రిప్పుకు సుమారు 3నుండి 4వేల వరకు విక్రయిస్తున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికైన సంబంధిత అధికారులు అక్రమంగా ఇసుకను తరలించే వ్యక్తులపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



మాట్లాడుతున్న ఎసిపి బాలాజీ

## అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**గజ్వేల్ ఎసిపి బాలాజీ**

**కొండపాక, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** అంతరాష్ట్ర విద్యుత్ అల్యూమినియం వైరుదొంగలను పట్టుకొని అరెస్ట్‌చేసి జైలుకు పంపినట్లు గజ్వేల్ ఎసిబి ఎ.బాలాజి తెలిపారు. మంగళవారం కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్‌తో కలిసి అయన మాట్లాడుతూ సిపి అనురాధ అనుమతితో ప్రెస్‌మిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు, గుగూలోతు చంద్రశేఖర్, అగుళ్ల శ్రీనివాస్, కడారి జలంధర్‌లు కలిసి ఈ నెల 19న రవీంద్రనగర్ శివారులోని ఒ ప్రైవేటు వెంచర్‌లో చిన్నకోడూరుకు చెందిన చిట్టబోయిన బాబు గతంలో కోనుగొలు చేసిన అతను వెంచర్‌ను చూడడానికి వెళ్లాడు. అతను అక్కడికి వెళ్ళి చూడగా అ వెంచర్‌లో విద్యుత్ స్థంభాల నుండి విద్యుత్‌ను సరఫరా చేసే వైరును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లుగా అయన కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు తొగుట సిఐ, కుకునూరుపల్లి ఎస్సై విచారణ ప్రారంభించారు. మంగళవారం వెలికట్ట క్రాస్ రోడ్డులో పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు నిందితులు టిఎస్02 యూఎ8364గల దానిలో విద్యుత్ అల్యూమినియం వైరు వేసుకొని వెళ్తుండగా పట్టుకొని విచారించగా అల్యూమినియం వైరు దొంగిలించినట్లు ఒప్పుకున్నాట్లు అయన తెలిపారు. విచారణలో భాగంగా ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డువద్ద ఉన్న వెంచర్‌లో, అల్యూమినియం వైరును దొంగలించి ప్రజ్ఞాపూర్‌లోని స్క్రాప్ దుకాణం చేపట్టి వెంకటేశం వద్ద అమ్మి అట్టి డబ్బులతో జల్సాలు చేసినట్లు తెలిపారు. అలాగే కుకునూరుపల్లి మండల పరిధిలోని తిప్పారం, మేదినిపూర్‌లోని వెంచర్లలో అల్యూమినియం వైరు కట్టర్‌తో దొంగిలించి సిద్దిపేటలోని మనిసింగ్ స్క్రాప్ దుకాణంలో అమ్మినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా వెలికట్ట వెంచర్‌లోను, కరీంనగర్ జిల్లా ఎల్కతుర్తి గ్రామంలోని వెంచర్‌లోను కరీంనగర్‌జిల్లా మానకొండూరు వ్యవసాయ పొలాలు, విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌ల వద్ద ఉన్న వైర్లను దొంగలించి ప్రజ్ఞాపూర్‌లో అమ్మడానికి వెళ్తుండగా 1280 కిలోల వైరును, ఒక అటో, ఒక మోటర్ సైకిల్‌ను పట్టుకున్నట్లు వివరించారు. నిందితులను రిమాండ్ తరలించనున్నట్లు తెలిపారు. కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 3, గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2, ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో 1, మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 1, మొత్తం 7 కేసులను నమోదు చేసి వారి నుండి రూ॥ 3.32 లక్షల విలువ గల వైరును, మూడు సెల్ పోన్‌లు, ఒక కట్టర్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. కేసును చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న సిఐ, ఎస్సైతో పాటు హెడ్ కానిస్టేబుళ్ల రమణ మూర్తి, యాదగిరి, కానిస్టేబుళ్ల రమేష్, రాజు, కర్ణాకర్ ఎసిపి అభినందించి రివార్డు కోసం సిపిగారికి ప్రపోజల్స్ పంపుతున్నట్లు తెలిపారు. ప్రజలందరికి అన్నం పెట్టె రైతుల బోరుబావుల కరంటు వైర్లు దొంగిలిస్తే పంటలు ఎండిపోయి రైతులు అప్పుల ఉబిలో కూరుకు పోతారని అన్నారు. అలాంటి చర్యలను చూసు సహించబోమని హెచ్చరించారు. గ్రామాల్లో జరుగుతున్న వరుస దొంగతనాల గురించి ప్రత్యేక టీం లను ఏర్పాటు చేస్తామని వివరించారు.

## ట్యాంకర్ బోల్తా.. డ్రైవర్ దుర్మరణం

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** నిల్చున్న వారిని ఢీకొట్టి తప్పించుకుని పోతుండగా ట్యాంకర్ బోల్తా కొట్టడంతో డ్రైవర్ అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం ఆర్ధరాత్రి మండలంలోని కాయిదంపల్లి గ్రామ శివారులో జరిగింది. సిఐ రేణుక, ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కాయిదంపల్లి గ్రామ శివారులో 161వ జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి గుజ్‌రాత్‌కు వెళుతున్న ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడింది. విషయం తెలుసుకున్న సిఐ రేణుక ఎస్ఐ, సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన డ్రైవర్ కీయరం(24)ను నేషనల్ హైవే సిబ్బంది సహకారంతో పోస్టు మార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జోగిపేట మండలం మాసానిపల్లి వంతెన దగ్గర జోగిపేటకు చెందిన ఆరుగురు యువకులు రోడ్డు పక్కన కారు ఆపి నలుగురు కారు దిగారన్నారు. అతివేగంగా వచ్చిన ఆయిల్ ట్యాంకర్ కారు దిగిన నలుగురిని ఢీకొనగా ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు గాయాలకు గురయ్యారన్నారు. వ్యక్తులను ఢీకొట్టిన డ్రైవర్ భయంతో వాహనాన్ని అతివేగంగా తోలుతూ కాయిదంపల్లి శివారులో బోల్తా పడటంతో డ్రైవర్ మృతి చెందడన్నారు. మృతిచెందిన డ్రైవర్ గుజరాతనబార్మేర్ జిల్లా వాసిగా గుర్తించామన్నారు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి వివరించారు.

## దేవుడి మాన్యం భూమిలో చెట్లు నరికిన వారిపై కేసు నమోదు చేస్తాం

**ఆర్ఐ బాలకిషన్, ఎఫ్‌బిఓ సురేష్**

**కొండపాక, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** దేవుడి మాన్యం భూమిలో అనుమతులు లేకుండా చెట్లు నరికిన విషయంలో అధికారులు మంగళవారం విచారణ చేపట్టిప సంఘటన. గ్రామస్తులు తెలిపిన వివరాలు. కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయం నిర్వహణ కోసం సర్వే నంబర్లు 105లో 1.35 ఎకరాలు, 111లో 0.31 గుంటల భూమి ఉంది. ఇట్టి భూమిని పిట్టల కృష్ణ అనే వ్యక్తి కొన్ని రోజుల నుండి దేవాలయానికి కౌలు చెల్లిస్తు వ్యవసాయం చేస్తున్నాడు. ఈ క్రమంలో అట్టి భూమిలో ఉన్న చెట్లను అదే గ్రామానికి చెందిన ఒక నాయకుడి సహకరంతో సోమవారం కొట్టివేసి అమ్ముకున్నట్లు గ్రామస్తులు అరోపించారు. ఈ విషయమై కొండపాక అర్ఐ బాలకిషన్, ఫారెస్ట్ బీట్ అఫీసర్ సురేష్‌లు విచారణ చేపట్టి చెట్లు నరికివేసిన వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. చెట్లు నరికి వేసిన వారిపై చెట్లు నరికి వేయడానికి సహకరించిన వారిపై చర్యలు తీసుకొవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



దేవుడి మాన్యంభూమిలో చెట్ల నరికి వేతపై విచారణ చేస్తున్న అధికారులు

# ప్రయోగాత్మక విద్యతోనే ఉత్తమ ఫలితాలు

**కుత్బుల్లాపూర్ ఎంఇఓ ఆంజనేయులు**



**స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ లో విద్యార్థులను వివిధ అంశాలను పరిశీలిస్తున్న కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి ఆంజనేయులు,పాఠశాల కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులు, ట్రెస్మా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ బి.శోభారాణి తదితరులు**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : ప్రయోగాత్మక విద్యాభివృద్ధితోనే దేశం అన్ని రంగాలలో పురోగతి సాధిస్తుందని కుత్బుల్లాపూర్ మండల విద్యాధి కారి పి.ఆంజనేయులు అన్నారు. మగ్ధూంనగర్‌లోని శ్రీసాయి విద్యానికేతన్ పాఠ శాలలో విద్యార్థులు అభ్య సించిన పాఠ్యాంశాల పాఠ్యాంశాల కార్యక్రమం స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ ను ఉద్దేశించి జరిగిన సమావేశంలో ప్రసంగిం చారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యదశ నుండే వివిధ అంశాలలో పరిశోధాన్మకతను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధవహించాలన్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి ట్రెస్మా అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంయుక్తంగా కృషిచేయడంద్వారా ఉత్తమ ఫలితాల సాధన సాధ్యమన్నారు. శ్రీసాయి విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాలలో సమర్థంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ప్రైవేట్‌స్కూల్ కరస్పాండెంట్లు గడ్డమీది బాల్‌రాజ్, జి.ప్రవీణ్‌రెడ్డి, వినోద్‌జాదవ్, సోనీకృష్ణ, సయ్యద్ ఇమ్రాన్, మధు తదితరులుపాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ బిర్రు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తే సోలార్ వినియోగం పెరుగుతుంది

**తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షులు బి.అశోక్‌కుమార్‌గౌడ్**



**సమావేశంలో మాట్లాడుతున్న అశోక్‌కుమార్‌గౌడ్, శ్రీహరిబాబు, రాజేష్ తదితరులు**

హైదరాబాద్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త: కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన పిఎం సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకాన్నికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సబ్సిడీ ఇస్తే సోలార్ విద్యుత్ గణనీయంగా పెరగుతుందని తద్వారా రాష్ట్రంలోని లక్షలాదిమంది వినియోగదారులకు మేలు జరుగుతుందని తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షులు బి.అశోక్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఈమేరకు మంగళవారం ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో పిఎం సూర్యఘర్ బిజిలీ యోజన పథకం అమలుపై సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన సోలార్ యూనిట్ల ఏర్పాటు కాంట్రాక్టరలతో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పిఎం సూర్యఘర్ బిజిలీ యోజన పథకంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం అశోక్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పునరుత్పాదక ఇందన వనరుల ఉత్పత్తిని పెంచేందుకు సోలార్ విద్యుత్ ఉత్పత్తిని విస్త్రతంగా చేయాల్సిన అసవరం ఉందన్నారు. దీనివల్ల సామాన్య మధ్యతరగతి ప్రజలు తక్కువ పెట్టుబడితోనే విద్యుత్ సౌకర్యం పొందడంతోపాటు తిరిగి సోలార్ విద్యుత్‌ను డిస్కంవిక్రయించే స్థాయికి వస్తాయని అశోక్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

**సబ్సిడీ ఇలా...** పిఎం సూర్యఘర్ ఉచిత విద్యుత్ పతకం కింద సోలార్ ప్యానల్స్‌ను ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రాయితీ ఇస్తుంది. ఇందులో 1కిలోవాట్ వరకు 30వేలు, 2కిలో వాట్స్‌వరకు 60వేలు, 3కిలోవాట్స్‌నుంచి 10కిలోవాట్స్‌ల వరకు రూ.78వేలు రాయితీని ఇస్తుంది. ఉచిత సోలార్ విద్యుత్‌ను ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ కోసం కంపెనీలకు విక్రయించడం ద్వారా ఆదాయం పొందే అవకాశం ఉంది. ఈసమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీహరి బాబు, ఉపాధ్యక్షులు రాజేష్ పరకాల, సంయుక్త కార్యదర్శులు బాబు నాయుడు, శ్రీనివాస్‌లతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సోలార్ ప్యానల్స్ ప్రతినిధుల హాజరయ్యారు.



**చేవెళ్ళ సభకు బయలుదేరుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

## ఛలో చేవెళ్ళ సభకు కాంగ్రెస్ శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : చేవెళ్లలో జరిగే బహిరంగ సభకు మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్‌గౌడ్ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి డివిజన్ నుండి కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరారవు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సభకు తరలివెళ్ళారు.

## డిప్యూటీ మేయర్‌ను కలిసిన మాణికేశ్వరీనగర్ బస్తీ కాంగ్రెస్ నాయకులు



**డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు**

తార్నాక, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి దంపతులను మాణికేశ్వరీనగర్ బస్తీ కాంగ్రెస్ నాయకులు మంగళవారం తార్నాకలోని వారి కార్యలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం, విస్వాసంతో ఉన్న ప్రజలకు నాయకులకు ఎప్పుడు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమలో మాజీ వార్డు మెంబర్ లాజరస్, కాంగ్రెస్ నాయకులు ఎ.శ్రీనివాస్, నరసింహ్మా, ఎ.లింగయ్య, వెంకట్, వి.రవి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



**ఎస్బీ ఫంక్షన్ హాల్లో ద నెక్స్ పాఠశాల 6వ వార్షికోత్సవ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు**

## ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : విద్యార్థులను చిన్ననాటి నుంచే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యా యులపై ఉంటుందని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. గాయిత్రినగర్‌లోని ద నెక్స్ పాఠశాల 6వ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఎస్బీ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహిం చా రు. ఈ వేడుకలకు అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, మేడ్చల్ ఎమ్ఈవో బి.ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాలతో చూపరులను ఆకట్టు కున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఈవో జితేందర్, మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున్, కరస్పాండెంట్ లతతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బండారు రంగయ్య సేవలు చిరస్మరణీయం: వరప్రసాద్ గుప్తా

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : పేదల అభ్యున్నతికి నిస్వార్థ సేవలు అందించిన బండారు రంగయ్య గుప్తా సేవలు చిరస్మరనీయమని రంగానగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు టిఆర్ఎస్ నాయకులు వరప్రసాద్ కొనియాడారు. మంగళవారం బండారు రంగయ్యగుప్తా 13వ వర్ధంతిని పురస్కరించుకుని హెచ్ఎంటి గోశాలలో సేవాకార్యక్రమాలను నిర్వహించి నోరులేని మూగజీవాలకు సహాయమందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలకాలంలో వృత్తి, ఉపాది, ఉద్యోగ రంగాలలో ఎంతో సహాయ, సహకారాలను అందించిన స్వర్గీయ బండారు రంగయ్య పేదలపక్షపాతిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ఇప్పటికీ ఆయన గుర్తుగా రంగానగర్ ప్రధానరహదారిపై చలివేంద్రాన్ని ఏర్పాటుచేసి పాదచారుల దాహార్తితీరున్నారని గుర్తుచేశారు. రంగానగర్ కాలనీవాసులు స్వర్గీయ బండారు రంగయ్య చిత్రపటంవద్ద నివాళులు అర్పించి సంతాపం వ్యక్తంచేశారు.

## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి : శ్రీగణేష్



**మహేంద్రహిల్స్‌లో బిజెపి విజయ సంకల్ప గోడపత్రికను ఆవిష్కరిస్తున్న శ్యామ్ సుందర్ గౌడ్,శ్రీగణేష్ తదితరులు**

కంటోన్మెంట్,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోడి దేశంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 3వ సారి బిజెపి విజయాన్ని అకాంక్షిస్తుందని మహంకాలి జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గౌడ్,కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి ఎన్.శ్రీగణేష్‌లు దీమా వ్యక్తం చేశారు. బిజెపి ఈ నెల 29న కంటోన్మెంట్‌లో బిజెపి తలపెట్టనున్న విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని విడుదల చేసిన గోడపత్రికను మంగళవారం మహేంద్రహిల్స్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిజెపి విజయ సంకల్ప యాత్రను కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని బిజెపి అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్,రాష్ట్ర నాయకుడు పరశరామ్, నాయకులు విజయానంద్, సతీష్, విజయ్ యాదవ్, వీరవర్ధన్ గౌడ్, అశోక్, రాజ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శం : తలసాని



**మారేడ్‌పల్లిలో కళ్యాణ లక్ష్మిచెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని**

అడ్డగుట్ట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: పేద,మధ్య తరగతి ప్రజల కు చేయూతను అందించాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్య మంత్రి కేసిఆర్ కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ కార్యక్రమాలను ప్రవేశపె ట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో 37 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల ను తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరీ, మాజీ కార్పొరేటర్లు ఆకులరూప హరికృష్ణ, అత్తెల్లి అరుణ గౌడ్, శేషుకుమారి పాల్గొన్నారు.

## తెలంగాణలోనే కొనసాగడం దీక్షా దక్షత నిదర్శనం

**టి.పద్మారావు ప్రశంస**



**సత్యనారాయణను సత్కరిస్తున్న టి.పద్మరావు, దళిత సంఘాల నేతలు**

సైఫాబాద్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: హైదరాబాద్ సిటి పోలీస్ కమిషనరేట్‌లో అకౌంట్స్ ఆఫీసర్‌గా సేవలు అందించి వాలంటీరీ రిటైర్‌మెంట్ తీసుకుని ఎపిలో జరగబోయే ఎన్నికల్లో జనసేన తరపున పోటి చేస్తున్న జి.సత్యనారాయణను పలు దళిత సంఘాల నేతలు ఘనంగా సత్కరించారు. మంగళవారం లక్డికాపూల్‌లోని ఆర్‌పిఐ కార్యాలయంలో సత్యనారాయణకు అభినందన సభ జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య సలహాదారు టి.పద్మారావు మాట్లాడుతూ సత్యనారాయణ ఎపికి చెందినవారైనప్పటికి ఉమ్మడి ఎపి విడిపోయినప్పటికి తెలంగాణ రాష్ట్రంలోనే విశేషమైన సేవలు అందించారన్నారు. అంబేద్కర్ వాదులైన దళిత నాయకులు కె.నాగయ్య, జి.బి.రాజు, కె.యాదగిరి, భూపతి, కె.విద్యాసాగర్ ఆయన ఆత్మీయ సంబంధాలు కొనసాగించారని పద్మారావు వివరించారు. సత్యనారాయణను సత్కరించిన వారిలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె.వినయ్‌కుమార్, కోశాధికారి ప్రమోద్, సీనియర్ నాయకులు మోహన్‌కృష్ణ, జోసెఫ్, పుణ్యభాను ప్రకాష్, కాంగ్రెస్ నేత ముజీబ్ తదితరులు ఉన్నారు.

## బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి



**అభివాదం చేస్తున్న వి.ఎల్.రాజు**

సైఫాబాద్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఎంఆర్‌పిఎస్ చేస్తున్న అసత్య వాదన ఎస్సీ రిజ ర్వేషన్ వర్గీకరణకు అనుకూలంగా ఉండి మాలల కు వ్యతి రేకంగా అణిచివేసే కుట్రలకు పాల్పడుతున్న దోపిడీ రాజకీయ పార్టీలపై తిరుగుబాటు చేయకపోతే మాలల ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు వి.ఎల్.రాజు హెచ్చరించారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో విధంగా 59 కులాలకు చెందాల్సిన ఎస్సీ రిజర్వేషన్‌లను కేవలం మాదిగలకే 12 శాతం కేటాయించడానికి వర్గీకరణ చేయాలని, మిగిలిన 58 ఎస్సీ ఉప కులాలకు అన్యాయం, ద్రోహం చేయాలనే స్వార్థంతో కూడిని ఎంఆర్‌పిఎస్ వాదనను తిప్పికొట్టాలని ఆయన మాలలకు పిలుపునిచ్చారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లో జరిగిని మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.

## శ్రీపాదరావు జయంతిని ప్రభుత్వం అధికారపూర్వకంగా నిర్వహించడంపై హర్షం

సైఫాబాద్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి మార్చి 2వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అధికారపూర్వకంగా నిర్వహిస్తామని ప్రకటించడం పట్ల పలు బ్రాహ్మణ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా బ్రహ్మణ సంఘాల నేతలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర క్యాబినేట్ మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం హైదర్‌గూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తులసి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యదర్శి నందిరాజు లక్ష్మీ నారాయణ, బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుద్దు సుబ్రహ్మణం, భాగ్యనగర్ బ్రాహ్మణ సోసైటి నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ ప్రాంగణంలో శ్రీపాదరావు విగ్రహన్ని ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## బోయిన్ చెరువు అక్రమార్కులు ఎంతటివారైనా వదిలిపెట్టేదిలేదు : బండి రమేష్



**అధికారులతో కలిసి చెరువును పరిశీలిస్తున్న బండి రమేష్**

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని చెరువుల పునరుద్ధరణకు వాటి పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కటుబ్బడి ఉందని, చెరవుల అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట్ బోయిన్ చెరువు పరి సరాలను ఆకస్మికంగా నియోజకవర్గ నాయకులతో కలిసి బండి రమేష్ సందర్శించారు. చెరువు చుట్టు బఫర్‌జోన్ (ఎఫ్‌టిఎల్) పరిధిలోని భూములను సుందరీకరణ పేరుతో అమ్ముకొని కోట్లాది రూపాయలను బిఆర్ఎస్ నాయకులు సంపాదించారని ఆరోపించారు. బోయిన్ చెరువు వాస్తవిక విస్తరణ ఎంత ఉందో, లేదో సర్వే ద్వారా తనకు నివేదిక అందించాలని రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరారావు, టిసిసి సెక్రటరీ యాదగిరి, డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్‌యాదవ్, మహేష్ యాదవ్, ఏబ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, కంటెస్టెడ్ కార్పోరేటర్ రఘు, కె.దినేష్‌కుమార్, శేరి సతీష్‌రెడ్డి, మధుగౌడ్, మేకల రమేష్, కుక్కల రమేష్, సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



**చేవెళ్లలో ఏర్పాటు చేసిన జనజాతర సభకు తరళి వెళ్లిన కోకాపేట్ మాజీ సర్పంచ్, పిసిసి ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి**

# అభివృద్ధే ధ్యేయంగా ముందుకు

**బడ్జెట్ సమావేశంలో చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ**



**సమావేశంలో పాల్గొన్న పాలకవర్గం**

దుండిగల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పురపాలిక సంఘం బడ్జెట్ సమావేశం మంగళవారం చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను రూ,5445.18లక్షల అంచనా ఆదాయం, రూ,5222.85లక్షల అంచనా వ్యయం రూ,222.33లక్షల మిగులుతో బడ్జెట్‌ను చైర్‌పర్సన్ ప్రవేశపెట్టారు. 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్, 2023-24 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్‌ను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానం చేశారు. చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ మాట్లాడు తూ పురపాలిక అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్, కౌన్సిల్ సభ్యుల సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నామన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితంగా పూర్తిచేసేందుకు కౌన్సిల్ సభ్యులతో పాటు ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాలకవర్గం సభ్యులు సమిష్టిగా ముందుకు సాగాలని తద్వారా అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ఏకగ్రీవంగా ఆమోదం పొందిన 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్, 2023-24 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్ పారదర్శకంగా అందరికి ఆమోదయోగ్యంగా ఉండే విధంగా ఎంతో ఆదర్శవంతంగా తయారు చేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పద్మారావు, కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ రావు, పిహెచ్‌సి డా.నిర్మల, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, అరుణ, క్రిష్ణయాదవ్, ఆనంద్‌కుమార్, రమాదేవి, రాముగౌడ్, సాయియాదవ్, మహేందర్‌యాదవ్, నవితారెడ్డి, నవనీత, సత్యనారాయణ, భరత్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, బాలమణి, మౌనిక, వనిత, లక్ష్మీ, శంకర్‌నాయక్, వెంకటేష్, అనంతస్వామి, జోస్పిన్, ఏఈ ప్రవీణ్, ఆర్‌వో సునందా, మేనేజర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో వెన్నంటే ఉన్న వారికి అవకాశం కల్పించండి

**కాంగ్రెస్ అధిష్టానానికి డాకారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజ్ఞప్తి**



**ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు**

హైదరాబాద్, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త: కష్టకాంలో పార్టీకి వెన్నంటి ఉన్న నేతలను గుర్తించి వచ్చే పార్లమెంట్ ఎన్నికలు, నామినేటేడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని సీనియర్ కాంగ్రెస్ నేత డాకారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్టానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని గుర్తించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ గత పదిసంవత్సరాల కాలంలో రాష్ట్రంలో తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసమయంలో అధికర దాహనంతో గద్దెనెక్కిన నేతలు అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేసినా పార్టీ సిద్ధాంతాల కోసం పోరాటం చేసిన కాంగ్రెస్ సైనికులకు అవకాశం కల్పించాలని కోరారు. గత 40 ఏళ్లుగా పార్టీబలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్న తాను ఇటీవల మల్కాజ్‌గిరి ఎంపీ స్థానానికి దరఖాస్తు చేశానని అధిష్టానం అవకాశం కల్పించాలని కోరారు.

## న్యూట్రిషియన్ ఫుడ్‌తో మానసిక ఆరోగ్యం

**లయన్ డాక్టర్ జి.మహేంద్రకుమార్‌రెడ్డి**



**న్యూట్రిషియన్ ఫుడ్ అందచేస్తున్న లయన్ డాక్టర్ జి.మహేంద్రకుమార్‌రెడ్డి**

ముషీరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: న్యూట్రిషి యన్ ఫుడ్ తో పిల్లలు మానసిక ఆరోగ్యంగా ఉంటారని డిస్ట్రిక్ట్ రెండవ గవర్నర్ డాక్టర్ జి.మహేంద్ర కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల వద్ద ఉన్న మానసిక వికలాంగుల పాఠశాల అయిన భవిత సెంటర్ లో డాక్టర్ హిప్నో కమలాకర్స్ మైండ్ అడ్ పర్సనాలిటీకేర్, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పళ్లు, గుడ్లు, న్యూట్రిషియన్ ఫుడ్, పుస్తకాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. వైకల్యం ఉన్న పిల్లలు తరచూ అనేక ఇబ్బందులు పడుతున్నారని, తగినంత పోషకాహారం అందించటం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, స్థిరత్వం పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ అంజయ్య, లయన్ సి.హెచ్.గోపాలకృష్ణ, అధ్యక్షులు బెల్లంకొండ వినయ్, పి.స్వరూపారాణి, బి.వనిత, డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్, పాఠశాల హెచ్‌ఎం స్వరూపారాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వాగ్ధానాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్సే

**ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంబుల ఉషాశ్రీ శ్రీకాంత్‌గౌడ్**



**సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళా నేతలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంబుల ఉషాశ్రీ శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో 4 గ్యారంటీలు అమలు చేసిన సందర్భంగా మంగళవారం అంబర్‌పేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషశ్రీ మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేరుస్తున్న సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేటీఆర్ ఓర్వలేక మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. పిసిసి ఖైరతాబాద్ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి అంబర్‌పేట అభివృద్ధికోసం 20కోట్ల రూపాయలు ప్రత్యేక నిధులు తీసుకువస్తే కొంతమంది ఓర్వలేక పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు దేవి, ప్రసన్న, ఆర్షియా, షహనాజ్, పారిజాత, సరిత పాల్గొన్నారు.

## 6 నుంచి 9 వరకు సంగమేశ్వరస్వామి ఉత్సవాలు

నాంపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న అతిపురాతన శ్రీ సంగమేశ్వరస్వామి-శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మార్చి 6 బుధవారం నుండి 9 శనివారం వరకు శ్రీ సంగమేశ్వరస్వామి వారికి ఆలయ సంప్రదాయానుసారంగా మహా శివరాత్రి ఉత్సవాలు, పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ తెలియజేసింది. ఈ ఉత్సవాల్లో నిత్యహోమంతోపాటు మహాన్యాసపూర్వక ఏకాదశ, ఏకవార, ఏకవార రుద్రాభిషేకాధి ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరుపబడతాయని పేర్కొన్నారు. మార్చి 6 బుధవారం సాయంత్రం 5.30గంటల నుండి గణపతిపూజ, పుణ్యాహవాచనం, ఋత్విగ్వరణం, మృత్సంగ్రహణం, అంకురారోపణ, అఖండ దీపారాధన, వాస్తుపూజ, కార్యక్రమాలు జరగనున్నాయి.

# కోకాపేట్‌లో ఘనంగా జరిగిన సౌడమ్మ బోనాల వేడుకలు



**కోకాపేట్‌లో జరిగిన సౌడమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు**

నార్సింగి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : గండిపేట మండల పరిధిలోని కోకాపేట్‌లో మంగళవారం సౌడమ్మ అమ్మవారి బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. వందలాది మంది మహిళలు తలపై పసుపు, కుంకుమ, వేపాకులతో అందంగా ముస్తాబు చేసిన బోనాలాను పెట్టుకొని సౌడమ్మ మహిమలను తెలిపే భక్తిగీతాలాపన చేస్తూ తమ మొక్కులు, ముడుపులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కోకాపేట మొత్తం సౌడమ్మ అమ్మవారి భక్తిగీతాలపానతో మారుమ్రోగింది. ఎటు చూసినా భక్తజన సందోహమే కనిపించింది. సౌడమ్మ అమ్మవారికి పీసీసీ ప్రతినిధి, మాజీ సర్పంచ్ ముంగి జైపాల్‌రెడ్డి, బిజెపి నార్సింగి మున్సిపల్ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్, వివిధ పార్టీల నాయకులు ఓంప్రకాశ్‌రెడ్డి, హరిశంకర్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ మహిమాన్విత సౌడమ్మ అమ్మవారికి ఏటేటా భక్తజనం పెరుగుతూనే ఉన్నారన్నారు. కొలిచిన వారికి కొంగు బంగారంగా ఉంటూ, భక్తుల కోరికలు తీరుస్తుండడం వల్లనే భక్తజనులు పెరుగుతున్నారన్నారు. కోకాపేట గ్రామానికి చెందిన ప్రజలకు భక్తి,శ్రద్ధలతో అమ్మవారికి బోనం ఎక్కించి, ముడుపులు చెల్లించుకున్నారు. సౌడమ్మ శతాబ్దాలుగా మా గ్రామ ప్రజలను ఆపదలు, అనారోగ్యం నుంచి కాపాడుతూ వస్తున్నారని తెలిపారు. వందలాది మంది భక్తజనం పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## బండిపై తప్పుడు ప్రచారం చేయడం తగదు

### బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేశం

**కోహెడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** కరీంనగర్ ఎంపి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అనని మాటను అన్నట్లుగా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆపాదించుకొని నియోజకవర్గంలో లేని కల్చర్‌ను సృష్టించే విధానం సరికాదని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం మండిపడ్డారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పార్టీలపరంగానే వైవిధ్యాలు తప్ప అన్ని పార్టీల నాయకులు స్నేహపూర్వక వాతావరణంలో కలిసిమెలిసి ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంతంలో ఎన్నడూలేని విధంగా అనని మాటలను అన్నట్లుగా చిత్రీకరిస్తూ విద్వేషాలు రగలించేలా రాళ్లదాడులకు భౌతిక దాడులకు కాంగ్రెస్ కార్యకర్తలను ప్రోత్సహిస్తూ తెరలేపడం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు తగదన్నారు. హిందు ధర్మానికి బ్రాండ్ అంబాజిటర్ కట్టర్ హిందు టైగర్ బండి సంజయ్ చేడుగా వ్యాఖ్యాలు చేసే వ్యక్తి కాదన్నారు. మహిళలను అమ్మవారిగా పూజించే గొప్ప సంస్కారం కలిగినవ్యక్తి బండి సంజయ్ అన్నారు. బండి సంజయ్‌పై తప్పుడు ప్రచారం సాగిస్తూ ప్రజాహిత యాత్రకు అడ్డంకులు సృషించాలని చూడడం కాంగ్రెస్ నాయకులకు తగదన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, నర్సయ్యగౌడ్, శ్రీనివాస్, కరుణాకర్‌గౌడ్, సత్యనారాయణరెడ్డి, రాంచంద్రారెడ్డి, దామోదర్ గౌడ్, గిరిధర్, రమేష్, వెంకటేశ్వర్లు, రాజుచారి, రవి, రాజు యాదవ్, చంద్రం, సాగర్, రమేష్, బాలయ్య, రవి, బాబు, భూ శంకరాచారి పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న శంకర్


డాక్టరేట్ అందుకుంటున్న శంకర్

**కోహెడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఓరియంటల్ విభాగం తెలుగుశాఖలో మండల కేంద్రానికి చెందిన వేల్పుల శంకర్ పిహెచ్‌డి పూర్తి చేశారు. ఈ మేరకు అయనకు డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. తెలంగాణ నవల సాహిత్యంలో మహిళల జీవన చిత్రణ అన్న అంశంపై డా॥ పదాల జగనా న్థరావు పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఈ పరిశోధన విజయవంతంగా ముగిసినందుకు విశ్వవిద్యాలయం అయనకు డాక్టరేట్ పట్టాను అందించారు. ఉస్మానియి యూనివర్శిటీలో పీజీ, పిహెచ్‌డి అవార్డును పొందడం చాల సంతోషంగా ఉందని శంకర్ తెలిపారు.

## మూఢ నమ్మకాలను వీడి సమాజాభివృద్ధికి కృషి చేయాలి


మూఢ నమ్మకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి మూఢ నమ్మకాలను వీడి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. మంగళవారం సిదిపేట సీపీ అనురాధ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, మూఢ నమ్మకాల నిర్మూలన వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రవిజ్ఞానం ఎంతగానో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు నమ్మి మోసపోవడం జరుగుతుందన్నారు. ప్రజల అమాయకత్వాన్ని అసరా చేసుకొని ఎంతో మంది దొంగ బాబాలు, స్వాములు, పట్టుకొచ్చి ప్రజలను ఆర్థికంగా మోసం చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ శంకర్‌రావు, ప్రిన్సిపల్ శ్వేత, హెడ్ కానిస్టేబుల్ కనకయ్య, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో ఘనంగా 2కె వాకథాన్



2కె వాకథాన్‌ను ప్రారంభిస్తున్న యుబిఐ రీజినల్ మేనేజర్ వికాస్

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా రెండో రోజూ మంగళవారం సిద్దిపేటలోని కోమటిచెరువు రూబీ నెక్లెస్ రోడ్డులో 2కె వాకథాన్ నిర్వహించారు. 2కె వాకథాన్‌ను యుబిఐ సిద్దిపేట రీజినల్ మేనేజర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, అన్ని బ్యాంకుల సిబ్బంది, జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సేవింగ్స్, పవర్ అఫ్ కంపౌండిగ్, బ్యాంకింగ్ అవసరాలు, డిజిటల్, సైబర్ హైజీన్ అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎల్‌డిఎం సత్యజిత్, యుబిఐ డిప్యూటీ రీజినల్ మేనేజర్ రాఘవ, 250 మంది సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రసన్నరాణిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ఫోటోను మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందేలా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాయిని నర్సి ంహ్మారెడ్డి, దాస అంజయ్య. కలిమి బిక్షపతి, పిడిశెట్టి నర్సింలు, ఐరెని లింగం, బాలకృష్ణ, శేఖర్, మోహన్‌రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ కమిషనర్‌కు సిఎం రేవంత్‌రెడ్డి ఫొటోను అందిస్తున్న దృశ్యం


సిద్దిపేటలో బండి సంజయ్ ఫ్లెక్సీని దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


చిన్నకోడూరులో...


కోహెడలో...

# బండి వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్ నాయకులు

## పలుచోట్ల దిష్టిబొమ్మలు, ఫ్లెక్సీలు దహనం చేసి నిరసనలు

**సిద్దిపేట రూరల్/కోహెడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** కరీంనగర్ ఎంపి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రజాహిత యాత్రలో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యాలను నిరసిస్తూ మంగళవారం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసనలు వ్యక్తం చేసి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కి, బిజెపికి వ్యతిరేకంగా, కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి అనుకూలంగా నినాదాలు హోరెత్తించారు.

**సిద్దిపేటలో...**

కాంగ్రెస్‌పార్టీ మంత్రులు, నాయకులపై వ్యాఖ్యలు చేసే ముందు బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని లేదంటే గుణపాఠం తప్పదని ఆ పార్టీ సిద్దిపేట నియోజకవర్గం ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) హెచ్చరించారు. సిద్దిపేటలోని ముస్తాబాద్ చౌరస్తాలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌పై కరీంనగర్ ఎంపి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి చేసిన అనుచిత వ్యాఖ్యాలను నిరసిస్తూ కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన ఫ్లెక్సీని దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో బండి సంజయ్‌కి ప్రజలు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదన్నారు. పొన్నం ప్రభాకర్‌గౌడ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యాలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యాలు చేస్తే చూస్తూ ఉరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, దాసరి రాజు, నర్సి ంహారెడ్డి, లక్ష్మీ, గోపి కృష్ణ, రేణుక, వనజ, కలిం, గయాజుద్దీన్, వాహబ్, అజ్మత్, రాశద్, మజార్ మాలిక్, ఫయాజ్, రాకేష్, రఘు, సాయిప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

బండి సంజయ్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల చిన్నకోడూరులోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌పై బండి స ంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయలన్నారు. ఈ సందర్భంగా బిజెకి, బండి సంజయ్‌కి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు అనుకూలంగా నినాదాలు హోరెత్తించారు. కార్యక్రమంలో డిసిసి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి కనకరాజు, పార్టీ నాయకులు అంకర్ మధు, తుమ్మల శ్రీనివాస్, కొండం శ్రీనివాస్‌రెడ్డి, సాగర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

**కోహెడలో...**

కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనంచేశారు. బండి సంజయ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. వెంటనే సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ ప్రజాహిత యాత్రను అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తిరుపతిరెడ్డి, జగన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతి, జయరాజ్, రజామల్లారెడ్డి, అశోక్, శంకర్, సుధాకర్, శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్, సాయి, దినేష్, పద్మారెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

**బజ్జెంకిలో...**

**బెజ్జంకి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**


బెజ్జంకిలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌పై కరీంనగర్ ఎంపి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాంకాళి ప్రవీణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో బండి సంజయ్‌పై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రొడ్డ మల్లేశం, గుడెల్లి శ్రీకాంత్, మచ్చ కుమార్, అమరగొండ రాజు, రంజిత్, శాణగొండ శరత్, చిలుకల నరేందర్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, ఐలయ్య, మల్లేశం, బొనాగం రమేష్, నవీన్, కనకయ్య, అంతయ్య, రాజేందర్, మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ తహసీల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు


తహసీల్దార్ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న రేషన్ డీలర్లు

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):** గజ్వేల్ నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను మంగళవారం గజ్వేల్ రేషన్ డీలర్లు మార్యదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్స్ అధ్యక్షుడు అజీజ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి గుర్తింపు తెచుకోవాలని, రేషన్ డీలర్లకు అన్ని విధాలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల రేషన్ డీలర్స్ ప్రధాన కార్యదర్శి రాజు, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి వజీర్‌ఖాన్, ఉపాధ్యక్షులు గుజ్జ వెంకటేశం, నర్సింగరావు, కుమారస్వామి, నవీన్, ప్రసాద్, ప్రదీప్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బు బిళ్లపై ఆజాద్ చిత్రాన్ని గీసిన రామరాజు




**గజ్వేల్, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):** భారతమాత ముద్దుబిడ్డ చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకొని ఆ విప్లవ వీరుని చిత్రాన్ని గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు సబ్బుబిళ్లపై గీసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ నీ పేరేంటి అని అడిగితే ఆజాద్ అని, నీ తండ్రి పేరేంటి అంటే స్వాతంత్ర్యం అని, మీ ఇల్లు ఎక్కడ అంటే జైలు అని సగర్వంగా చెప్పిన విప్లవ వీరుడు ఆజాద్ అన్నారు. 24 ఏళ్ళ వయస్సులోనే దేశం కోసం అమరుడైన మహావీరుడని, ఆజాద్ అంటే చరిత్ర కాదు భారతీయ యువత త్యాగాలకు ప్రతిరూపం అన్నారు. 15 ఏళ్ళ వయసులోనే స్వతంత్ర సంగ్రామంలో అడుగిడిన మహా వీరుడన్నారు.

## ఆన్‌లైన్‌లో ప్రావిడెంట్ ఫండ్ సేవలు

### కమిషనర్ విశాల్ అగర్వాల్

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** భవిష్యనిధి (పావిడెంట్ ఫండ్) సంభందించిన ఏ సేవలైన నేరుగా ఆన్‌లైన్‌లోనే పోందవచ్చని, మొబైల్ మీట నొక్కితే చాలని, ప్రత్యేకించి, పీఎఫ్ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదని పటాన్‌చెరు ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ విశాల్ అగర్వాల్ అన్నారు. నిధి ఆప్కే నిఖట్ 2.0 లో భాగంగా మంగళవారం నాడు పిఎఫ్ ప్రాంతీయ కమీషనర్ తో పాటు ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి ఎ సిద్దిరాజు అకౌంట్స్ అధికారి బి మనోజ్, ఇతర సిబ్బందితో కలిసి గీతం అధ్యాపకులు, సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు. ఫిర్యాదుల పరిష్కారం, సమాచారా మార్పిడి అవగాహన కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు విశాల్ అగర్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మ, పలువు అధ్యాపకులు, సిబ్బంది, సహ సిబ్బంది తదితరులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇటీవల పదవీ విరమణ చేసి కొందరు ఉద్యోగులకు పెన్షన్ పత్రాలను అందించారు.

## నాణ్యతతో సీసీ రోడ్డు పనులను చేపట్టాలి

### -కలెక్టర్ నారాయణరెడ్డి

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట గ్రామంలో సీసీ రోడ్డు పనులను క్షేత్రస్థా యిలో పరిశీలించారు. సీసీ రోడ్ల నిర్మాణం నాణ్యతతో నిర్మిం చాలని పంచాయతీరాజ్ అధికారులకు అయన సూచించారు. జిల్లాలో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా నిర్దేశించిన సమయంలోపు పూర్తిచేయాలని అధికారులకు తెలిపారు. జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా 15 లక్షల రూపా యలతో మెట్లకుంట గ్రామంలో సీసీ రోడ్ల పనులను చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ ఎగ్జి క్యూ టీవ్ ఇంజనీర్ శ్రీరాములు, డిఈ సుదర్శన్‌రావు, ఎఈ సురేందర్ రెడ్డి, కార్యదర్శి, మాజీ సర్పంచ్ నారాయణ, బాబ పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన రాష్ట్ర ఆర్థిక సంఘం కమిషన్ సభ్యులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి27, ప్రభాతవార్త :**

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్య, సభ్యులుగా రమేష్ మహారాజ్, సుధీర్ రెడ్డి, నెహ్రూ మాలో త్‌లు నియమితులైన సందర్భంగా మంగళవారం గవర్నర్ తమి ళి సైని రాజభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఫైనా న్స్ కమిషన్ చైర్మన్ సభ్యులతో పాటు కమిషనర్ స్మిత సబ ర్వాల్ కూడా ఉన్నారు.


వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన దృశ్యం

## పార్టీలో కార్యకర్తలకు మంచి భవిష్యత్

### డిసిసి అధ్యక్షుడు తుంకుంటా నర్సారెడ్డి

**కొండపాక, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు మంచి భవిష్యత్ ఉంటుందని డిసిసి అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సా రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్‌లోని అయన నివాసంలో కొండపాక, మర్పడ్గ గ్రామాలకు చెందిన పలు పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. అనంతరం అయన మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రతి గడపకు చేరేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు, గజ్వేల్ సుదర్శన్, అఖిల్, అరెపల్లి శ్రీనివాస్, మర్పడ్గ యాదగిరి, ఎల్లాగౌడ్, కొంక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** బంజారాల సంస్కృతి సంప్రదాయాలను కాపాడటంతో సేవాలాల్ మహారాజ్ బాగా కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మంగళవారం నాడు చిన్నశంకరంపేట పట్టణంలో మోహన్ నాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ 285వ జయంతి వేడుకలను నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఆలయ నిర్మాణానికి ఎకరా భూమిని పట్టణంలో కేటాయించాలని కోరగా, అర ఎకరా భూమి అందుబాటులో ఉందని, ఆ భూమిని కేటాయించేలా చర్యలు తీసుకుంటానని, ఆలయ నిర్మాణానికి సోంతనిధులను రూ.10లక్షల రుపాయలను అందిస్తానని హామి ఇచ్చారు. నియోజకవర్గంలో రోహిత్ గెలుపులో తండా వాసుల సహకారం మరువలేనని తెలిపారు. రోహిత్ గెలుపు తండా వాసులకు అంకితం అని అన్నారు. గతంలో కూడ ఆలయాల నిర్మాణాలకు డబ్బులను అందించానని, ఇకపైనా అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ, మాజీ సర్పంచి రాజిరెడ్డి, మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ ఆవుల గోపాల్‌రెడ్డి, మాజీ ఎంఎంసీ చైర్మన్ గంగా నరేందర్, పడాల సిద్దిరాములు, సీనియర్ నాయకులు శ్రీమన్‌రెడ్డి, ప్రభాకర్, మేడి గణేష్ మంగ్యానాయక్, జనార్ధన్, గణేష్ నాయక్, రవిచంద్ నాయక్, అశోక్ నాయక్, మహిపాల్, మోహన్, నర్సింలు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత శిక్షణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :**

గ్రామీణ మహిళలకు కాస్ట్యూమ్స్ ఇమిటేషన్, వన్‌గ్రామ్ జ్యువెల రీ తయారీలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యూనియన్ బ్యాంక్, జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండే షన్, స్వర్ణ భారత్ ట్రస్ట్ (ముచ్చింతల్) సంయుక్తంగా ఫిబ్రవరి 28నుండి 13 రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. శిక్షణకై ఆసక్తిగల మహిళలు 19 నుండి 45 సంవత్సరాల వయస్సులోపు ఉండాలని ఆయన తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత హాస్టల్ వసతి, భోజన సౌకర్యం, యూనిఫా రంతో పాటు టూల్ కిట్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. జ్యువెలరీ శిక్షణకు దరఖాస్తు చేసుకునే మహిళలు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో జిఎస్ఆర్ కృష్ణ, డైరెక్టర్ యూనియన్ బ్యాంక్, స్వర్ణ భారత్ ట్రస్ట్, ముచ్చింత ల్, రంగారెడ్డి జిల్లాలో సంప్రదించవచ్చని తెలిపారు. ఏదేని సమాచా ర నిమిత్తం 9391487797, 9177141712, 6301890681, నంబర్ల ద్వారా పొందవచ్చన్నారు.

## జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**పూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**

చేవెళ్లలో మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ బహిరంగసభకు పూడూరు మండలంనుండి పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా మండల పరిధి లోని మన్నేగూడ చౌరస్తాలో సిఎం బహిరంగ సభకు వెళ్లే వాహనాల భారీర్యాలీని పరిగి ఎమ్మెల్యే, వికారాబాద్‌జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి పార్టీజెండాను ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్‌ముదిరాజ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** జిన్నారంమండలం ఐడిఏ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదారం గ్రామ శివారులోని ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమయిందని జిన్నారం ఎస్ఐ విజయ్‌రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మాదారం గ్రామ శివారు సుమారు 30 నుండి 35 సంవత్సరాల గల వ్యక్తి నుదిటిపై ముఖంపై తీవ్రంగా గాయపరిచి వ్యక్తిని హత్య చేసి ఉంటారని తెలిపారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లైతే జిన్నారం పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.


గజ్వేల్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు

## గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

### -గజ్వేల్‌లో గాంధీ విగ్రహానికి క్షీరాభిషేకం

**గజ్వేల్, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):** సిద్దిపేట నియోజకవర్గం పరిధిలోని బక్రిచెప్యాల గ్రామంలో గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు నంగునూరి సత్యనారాయణ, శివకుమార్, రావికంటి చంద్రశేఖర్‌లు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని కోర్టు వద్ద గల మహాత్మగాంధీ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి ఉప్పు సత్యాగ్రహం లాంటి ఎన్నో కార్యక్రమాలను తీసుకువచ్చి స్వాతంత్రం సమకూరడానికి ప్రాణాలను పణంగా పెట్టిన జాతిపిత మహాత్మగాంధీ అడుగుజాడల్లో ప్రపంచ దేశాలు నడుస్తున్నాయని అన్నారు. అలాంటి గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా బాధాకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు సిద్ది బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, కైలాస ప్రభాకర్, తోట బిక్షపతి, నాగేంద్రం, సిద్దేశ్వర్, లాయర్ శ్రీనివాస్, మహేందర్, జగ్గయ్యగారి శేఖర్, గంగిశెట్టి వెంకటేష్, ఉమేష్, కైలాస ప్రశాంత్, చంద్రశేఖర్, సాంబయ్య, రామచంద్రం, గందె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలి

### -మున్సిపల్ చైర్మన్ నర్సయ్య


వాటర్‌మెన్, ఎలక్ట్రిషన్లతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నర్సయ్య

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నీటి సరఫరాలో, విద్యుత్ దీపాల విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య సూచించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వాటర్ లైన్‌మెన్, ఎలక్ట్రిషన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది వేసవికాలం కావున నిటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. విద్యుత్ దీపాలు ఎక్కడైనా వెలగకపోతే వాటిని తొలగించి కొత్తవి అమర్చాలన్నారు. అలాగే టెండర్లు పూర్తయిన సిసి రోడ్ల పనులను, అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఏఈఈకి సూచించారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత సఫాయి కుటుంబాన్ని ఆదుకోవాలి

**కొమురవెల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ చెత్త డంపింగ్ యార్డు వద్ద వేసి తిరిగి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ పై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి చనిపోయిన సఫాయి కార్మికుడు శ్రీరాములు గణేష్ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఎం మండల నాయకులు తేలు ఇస్తారి కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు. బాధిత కుటుంబాన్ని నాయకులు పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు బ్రామాండ్లపల్లి పర్శ రాములు, ఉపాధ్యక్షులు దోతరబోయిన సాయిలు, కోశాధికారి తడూరి రాజలింగం, సార్ల శ్రీనివాస్, మొలుగు రాజయ్య, అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే

**తొగుట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోవర్ధనగిరి తాజా మాజీ సర్పంచ్ తోయేటి ఎల్లం తల్లి రోశమ్మ ఇటీవల మరణించడంతో బాధిత కుటుంబీకులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మంగళవారం పరామర్శిచి ఓదార్చారు. ఈ సందర్భంగా రోశమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రోశమ్మ మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు దోమల కొమురయ్య, చిలువేరి మల్లారెడ్డి, బక్క కనకయ్య, చంద్రారెడ్డి, సుతారి రమేష్, పాత్కుల వెంకటేశం, దుబ్బాక కనకయ్య, నంట పరమేశ్వర్‌రెడ్డి, పరమేష్, మంతూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



దోసపల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## దోసపల్లిలో సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

**మనూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మండలంలోని దోసపల్లి గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమి పూజలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో 5 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్డు పనులు చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి అశోక్, కాంగ్రెస్ నాయకులు తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణం పనులు పూర్తయితే వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురుకాకుండా ఉంటాయని కాంగ్రెస్ నాయకులు బిరధర్ దత్తు, సిద్దారెడ్డి, మాజీ సర్పంచ్‌లు దిగంబర్‌రెడ్డి, శేరి రాజు, సిద్దిరాం, అశోక్‌రావు, నారాయణ, సత్యనారాయణ, రాజు, జగన్నాథ్, ఈరన్నలు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం



చందంపేటలో స్వయంపాలక దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** మండల పరిధి ఖాజాపూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాల, చందంపేటలోని ప్రాథమిక పాఠశాలలలో మంగళవారం స్వయం పాలన దినోత్సవంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై బోధించారు. డీఈవోలుగా సతీస్, సాయిశ్రీ, ఎంఈవోగా మధు, ప్రధానోపాధ్యాయులుగా భానుచరణ్, కౌశిక్ వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాద్యాయుడు సతీష్‌కుమార్, చంద్రారెడ్డి, విద్యార్థులకు బహుమతులను అందించారు.

## ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** నేటి(బుధవారం) నుండి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు చిన్నశంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర మంగళవారం తెలిపారు. ప్రథమ 311, ద్వితీయ సంవత్సరం 250 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, పరీక్ష కేంద్రంలోని విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఉదయం 8 గంటలలోపు పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని ఆయన సూచించారు. ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోని అనుమంతించేది లేదని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించడానికి పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## భారతీనగర్ డివిజన్‌లో బస్తీ దర్శన్

**-పాల్గొన్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి**



బస్తీదర్శన్‌లో పాల్గొన్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఫెన్సింగ్ ఏరియా, బిడిఎల్, విద్యుత్ నగర్‌లో మంగళవారం నిర్వహించిన బస్తీ దర్శన్ కార్యక్రమంలో కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి జలమండలి అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి కార్పొరేటర్ తెలుసుకున్నారు. ఫెన్సింగ్ ఏరియాలో మంచినీటి సమస్య తాండవిస్తోందని, సమస్య పరిష్కారానికి అవసరమైతే కొత్త పైప్‌లైన్ వేసి సమస్యను పరిష్కరించాలని వినతి చేశారు. బిడిఎల్ కాలనలో డ్రైనేజి లైన్ మంజూరు అయిందని, అందుకు పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ ఆదేశించారు. విద్యుత్ నగర్‌లోరోడ్డు నంబర్ 14లో నీటి సరఫరాకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు పేర్కొనడంతో బోర్ వెల్ మరమ్మత్తులు చేయించడంతోపాటు రెండు రోజుల్లో మంచి నీటి వాల్స్‌లను తనిఖీ చేసి సరిచేయాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బస్తీ దర్శన్‌లో తమ దృష్టికి వచ్చిన సమస్యలను నమోదు చేసుకుని వాటిని త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ ప్రజలకు హామి చేశారు. కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ రాజశేఖర్, డిజిఎం శివకృష్ణ, ఏఈ జనార్ధన్, కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

## సమస్యను పరిశీలించిన కార్పొరేటర్



శ్రీనివాస్ నగర్‌లో సమస్యలను పరిశీలిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో 12వ బ్లాక్‌లో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ మంగళవారం పరిశీలించారు. కాలనలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పూర్తయ్యాక లైన్ వేయడంతో సమస్యలు ఉత్పన్నమయ్యాయని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తేగా స్పందించిన కార్పోరేటర్ మంగళవారం జలమండలి అధికారులతో కలిసి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ మాట్లాడుతూ ప్రతి రెండు ఇళ్ల మధ్యలో ఒక మ్యాన్ హోల్ పెట్టాలని, నాణ్యతలేని పైప్‌లైన్ వేయకూడదని సూచించారు. పైప్ లైన్ చుట్టూ సిమెంట్‌తో నీరు బయటకు రాకుండా పనులు చేపట్టాలలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు.మ్యాన్‌హోల్ పూర్తిగా కట్టినతర్వాతే ఇంటర్నల్ లైన్‌లు కలుపుకోవాలని కాలనీవాసులకు కార్పోరేటర్ వివరించారు. కార్యక్రమంలో చాకలి రవి, ధర్మపురి శ్రీను, మధు గౌడ్, సునీల్, లక్ష్మి, నారాయణ, సురేష్,సిఎం మల్లేష్, చాకలి నర్సింహా, చంద్రకళ, బస్తీవాసులు పాల్గొన్నారు.

## గాడిపల్లి భాస్కర్‌ను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా భాస్కర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, పంబాల అర్చన శివకుమార్ తదితరులు ఉన్నారు.

# ఆధార్ నమోదు కేంద్రం లేక తీవ్ర అవస్థలు

**తహసీల్‌లో మూతపడిన ఆధార్ కేంద్రం.. మార్పుచేర్పులకు ఇతరచోట్లకు పయనం**

**అమీన్‌పూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్న చందంగా మండలానికి రాష్ట్రంలో పేరున్నా ఆధార్ నమోదు కేంద్రం లేక ప్రజలు పాట్లు పాడాల్సి వస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... రెవిన్యూ కార్యాలయ ఆవరణలోని ఆధార్ కేంద్రంలో నమోదు ప్రక్రియ తప్పుల తడకగా నమోదు కావడం, ఆధార్ కేంద్రం మూతపడటంతో ప్రజలు ఆధార్ కార్డులో చేర్పులు, మార్పులకు ప్రయాస పడాల్సి వస్తోంది. ప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మి పథకంలో మహిళలు ఆర్టీసి బస్సులో ఉచితంగా ప్రయాణం చేసేందుకు ఆధార్‌కార్డులను చూపించాల్సి ఉంది. ఆధార్ కార్డులో చిన్ననాటి, గతంలో ఫొటో ఉండటంతో ఆర్టీసి కండక్టర్ మహిళల వద్ద 0 టికెట్ కాకుండా డబ్బుల టికెట్‌ను జారీ చేస్తున్నారని, ఆధార్ కార్డులో మార్పులు చేర్పుల కొరకు కేంద్రంలేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు అందుకునేందుకు, విద్యార్థులు ఉన్నత చదువులు అందుకునేందుకు ఆధార్‌కార్డు తప్పనిసరి కావడం, దీంతో మార్పులు చేర్పులకు మండలంలో అవకాశం లేక ప్రజలు పటాన్‌చెరు, లింగంపల్లి, అశోక్‌నగర్, చందానగర్ ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని విచారం వ్యక్తం చేస్తున్నారు.

### ఆధార్ కేంద్రాన్ని పునః ప్రారంభించాలి

**బీఎస్పీ పట్టణ అధక్షుడు**

ఆధార్‌కార్డులో మార్పుల చేర్పులకు ప్రజలు ఇతర దూర ప్రాంతాలకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారని బీఎస్పీ పట్టణ అధ్యక్షులు కైతలపురం రాములు విచారం వ్యక్తం చేశారు. గతంలో తహసీల్దార్ కార్యాలయంలో కొనసాగిన ఆధార్ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రాములు డిమాండ్ చేస్తున్నారు. తహసీల్ కార్యాలయంలో కేంద్రాన్ని ప్రారంభిస్తే ప్రజలకు తమ కార్డులో మార్పులు చేర్పులకు ప్రయాస పడాల్సిన అవసరం ఉండదని, అందుకు అధికారులు స్పందించి ఆధార్ కేంద్రాన్ని తిరిని పునఃప్రారంభించాలన్నారు.



### ఆధార్ అప్‌డేట్‌కు అశోక్‌నగర్‌కు వెళ్లాల్సి వస్తోంది...

ఆధార్ కార్డులో చేర్పులు మార్పులకు అశోక్ నగర్‌కు వెళ్లాల్సి వస్తోందని వందనపురికాలనీ వాసి విచారం వ్యక్తం చేశారు. తన ముగ్గురు పిల్లల ఆధార్‌కార్డులో వారి చిన్ననాటి ఫొటోలు ఉండటంతో బస్సులో కండక్టర్ టికెట్‌ను ఇస్తున్నాడని, ఆధార్ కార్డులో ఫొటో మార్పుకు అశోక్ నగర్‌లోని కేంద్రానికి ప్రయాస పడి వెళ్లాల్సి వచ్చిందని చెప్పాడు. అధికారులు వెంటనే స్పందించి అమీన్‌పూర్‌లో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.



సంకల్పయాత్ర దృశ్యం

## మూడోసారి బిజెపిని గెలిపిద్దాం

**రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి**

**నిజాంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** పదేళ్ల బిజెపి పాలనలో దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని, అన్ని వర్గాల వారికి సమన్యాయం జరిగిందని బిజెపి ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని, మరోసారి దేశంలో బిజెపిని గిలిపించాలని రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం బిజెపి తలపెట్టిన విజయసంకల్ప యాత్ర సిద్దిపేటనుంచి ప్రారంభమైన బైక్ యాత్ర మెదక్ జిల్లాలోని నిజాంపేటకు చేరుకుంది. ఇందులో నిజాంపేట మండల బిజెపి నాయకులు, యువకులు, మహిళలు వారిని బోనాలు, డప్పు చప్పుళ్లు, గజమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాన్ని ఎవరు బాగుచేస్తారో, దేశానినన ఎవ్వరు రక్షిస్తారో వారిక ఓటు వేయాలని, గతంలో ప్రపంచంలో భారతదేశం పదమూడో స్థానంలో ఉంటే నరేంద్రమోడీ పరిపాలనలో మూడో స్థానానికి తీసుకువచ్చిన ఘనత వారిదే అని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి బిజెపి ప్రభుత్వానికి పట్టం కట్టినట్లయితే రామరాజ్యం అవుతుందన్నారు. దేశానికి రక్షణ కవచంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు బస్వా లక్ష్మీనర్సయ్య, నందారెడ్డి, కర్ణం పరిణీత, జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, సీనియర్ నాయకులు మెదక్ జిల్లా బిజెపి ఇంచార్జి పంజా విజయ్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, తీగల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌లో శాంతి హోమం



అంసానిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో శాంతి హోమం నిర్వహిస్తున్న ఆపరేటర్లు

**కొల్చారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మండలంలోని అంసానిపల్లి గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో మంగళవారం ఆపరేటర్లు శాంతి హోమం, అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 14న సబ్ స్టేషన్‌లో ఆపరేటర్ నరేష్ దారుణ హత్యకు గురైన విషయం పాఠకులకు విధితమే. విద్యుత సబ్ స్టేషన్‌లో శాంతి నెలకొనాలని ఆపరేటర్లు, ఉద్యోగులు పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు, ఏఈ మహమ్మద్ అలీ, లైన్మెన్ శంకర్, సిఎల్ సుధాకర్, జేఎల్ఎం ప్రశాంత్, ఆపరేటర్లు శ్రీనివాస్, శేఖర్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో ఘనంగా బోనాల పండగ

**పాపన్నపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలో మంగళవారం గౌడ సంఘ ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ తల్లికి బోనాల సమర్పణ ఘనంగా కొనసాగింది. బోనాల ఉత్సవాలకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గౌడ సోదరులు ఉదయం రేణుకా ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం డప్పు చప్పుళ్లతో మహిళలు బోనాలు తీసుకుని గ్రామంలోని పురవీధుల గుం ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు.



రేణుక ఎల్లమ్మకు బోనాల పండగలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్‌రావు



అమ్మవారికి పూజలు చేస్తున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

## అమ్మవార్ల ఆలయంలో రాజిరెడ్డి పూజలు

**కొల్చారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** పెద్దమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి కృపా కటాక్షాలతో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవార్లను వేడుకున్నట్లు టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెష్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని రాంపూర్, చిన్న ఘంపూర్ గ్రామాల్లోని దేవాలయాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాంపూర్ గ్రామంలో ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో, చిన్న ఘంపూర్‌లో గౌడ్ సంఘం ఆధ్వర్యం లో నిర్వహించిన ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో నరసాపూర్ మాజీ జడ్పీటిసి సభ్యులు శ్రీనివాస్ గుప్తా, నరసాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్, నరసాపూర్ ఎంపిపి అధ్యక్షులు జ్యోతి నరేష్ నాయక్, రాష్ట్ర నాయకులు కరుణాకర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, రాంపూర్ మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డి,మండల పార్టీ కోశాధికారి చందాపురం మధుసూదన్‌రెడ్డి, కొంగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్ గౌడ్, గంప లక్ష్మయ్య, నాయకులు మహేందర్‌రెడ్డి, దాకం యాదగిరి, నాగరాజు, రాంపూర్ మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు డాకుమ్ యాదగిరి, కాశం పోచయ్య, కుమ్మరి కృష్ణమూర్తి, రావా శ్రీనివాస్‌రెడ్డి, రావా మహేందర్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ కనెక్షన్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్**



ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లను పంపిణీ చేస్తున్న మురళీయాదవ్

**నర్సాపూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద ఉచితంగా పంపిణీ చేస్తున్న గ్యాస్ కనెక్షన్‌లను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద మంజూరైన ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను మహిళలకు ఆయన పంపిణీచేశారు. ఈసందర్భంగా మురళీయాదవ్ మాట్లాడుతూ మహిళల కోసం ప్రధాన మంత్రినరేంద్ర మోడి ఈ ఉచితంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లను బంజూరు చేయడం జరిగిందన్నారు. అంతేగాక పధాన మంత్రి నరేంద్ర మోడి అధ్వర్యంలో మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. ఈమేరకు మహిళలందరు ఈ ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ మేరకు ఈ గ్యాస్ సిలిండర్ లను ఏలా వాడాలో,ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో మహిళలకు అ వగాహన కల్పించారు. ఈకార్యక్రమంలోబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్ తో పాటు కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేశ్,పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, కంది ప్రబాకర్,బాష్కర్,సాహితి గ్యాస్ ఎజెన్సి ప్రొప్రైటర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు యూతన ఫర్ సేవ ఆధ్వర్యంలో మంగళవారం బ్యాగులు, విద్యా సామాగ్రిలను అందచేశారు. ఎన్‌టటిడాటా యూత్ ఫర్ సేవ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, జామెట్రీ బాక్సులు, పెన్నులు, నోటు పుస్తకాలు, పెన్సిళ్లలను పంపిణి చేశారు. విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించిన యూత్ ఫర్ సేవ, అందుకు సహకరించిన సామాజిక సేవకులు చంద్రశేఖర్ ఆచార్యలకు పాఠశాల బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ రమేష్, జి శ్వేత, ఎ భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు జరగకుండా చూడాలి : ఎమ్మెల్యే

**నర్సాపూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

ప్రతి సంవత్సరం అంగన్‌వాడి టీచర్లకు కొత్త చీరెలను పంపిణీ చేయడంతో వారిలో నూతనోత్సహం కలుగుతుందని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడి టీచర్లకు , ఆయా లకు చీరెలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంగన్‌వాడి టీచర్లకు, ఆయాలకు ఆమె చేతుల మీదుగా చీరెలను పంపిణీ చేయగా ఈ ఆర్ఎస్ పథకం కింద చిలిపిచెడ్ మండలానికి చెందిన దివ్యాంగులకు ఒక్కోక్కరికి 50 వేల రూపాయిల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సేనీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడ అంగన్‌వాడి టీచర్లకు, ఆయాలకు చీరెలను పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ఇటువంటి చీరెలు పంపిణీ చేయడం తో వారిలో నూతనోత్సవం కలుగుతందన్నారు. అంతేగాక గ్రామాల్లోని తల్లి దండ్రులకు బాల్యవివాహాల పై అవగాహన కల్పించాలని, అలాగే గ్రామాల్లో బాల్యవివాహాలు జరుగకుండా చూడాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తో పాటు మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్,మున్సిఫల్ వైస్ చైర్మన్ ఎండి.నహిమొద్దీన్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బోగ చంద్ర శేఖర్, నాయకులు సత్యంగౌడ్, ఐసిడిఎస్ సిడిపివో హేమాబార్గవి, ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్,జడ్‌పిటిసీ బాబ్యానాయక్,చిలిపిచెడ్ ఎంపిపి, ప్రజా ప్రతినిధులు అంగన్‌వాడి టీచర్లు, ఆయా లు తదితరులు పాల్గొన్నారు.




చీరెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు



స్పీకర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సత్యనారాయణ

## స్నేహ సత్యనారాయణకు అతిథి ఎక్సలెన్సీ అవార్డు...

**రామాయంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** విద్యారంగంలో విశిష్ట సేవలు అందించినందుకుగాను స్నేహ విద్యా సంస్థల చైర్మెన్ వలిశెట్టి సత్యనారాయణకు అతిథి ఎక్కలెన్సీ అవార్డు అందించారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన అతిథి దశాబ్ది ఉత్సవంలో 3 దశాబ్దాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలందించినందుకుగాను తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సత్యనారాయణకు అతిథి ఎక్సలెన్సి అవార్డుతో సత్కరించడం జరిగింది. శాలువాతో సత్కరించి, మెమెంటో మరియు ప్రశంసాపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ మహమూద్, అతిథి అధ్యక్షులు వెంకటేశ్వరరావు, వివిధ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు, రిజిస్ట్రార్లు మరియు వివిధ రంగాలలో ముఖ్యులందరూ పాల్గొన్నారు.

## విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై శిక్షణ

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి, మెదక్ జిల్లాల వసతి గృహ సంక్షేమ అధికారులకు విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు మానసిక ఆరోగ్యం గురించి, విద్యార్థి భావోద్వేగాల గురించి, పరీక్షల భయం, కౌమర దశలో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యల గురించి ప్రముఖ సైకాలజిస్ట్ జి నళిని అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి అఖిలేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో సైకాలజిస్ట్ నళిని పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జి విజయలక్ష్మి, డాక్టర్ చక్రపాణి, డాక్టర్ మధుమోహన్, కల్పన, సహాయ సాంఘీక సంక్షేమ అధికారులు తారాబాయి, బి శంకర్, కార్యాలయ పర్యవేక్షకులు వై శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ విగ్రహం ధ్వంసం చేసినవారిని అరెస్టు చేయాలి



మాట్లాడుతున్న అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ

**రామాయంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** సిద్దిపేట మండలం బక్రీచెప్యాల గ్రామనందు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడాన్ని రామాయంపేట ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పల్లెర్ల రమేష్, కోశాధికారి గుండు సత్యనారాయణ, మహాసభ నాయకులు మల్లేశం, ఎనిశెట్టి అశోక్, తోట కిరణ్, చొల్లేటి సంతోష్, కాసం రాజు, ఎర్రం శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి చర్యలలకు పాల్పడిన నీచులను గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. జాతిపితగా గుర్తింపు పొందిన మహాత్మా గాంధీ శాంతి మార్గంలో పయనించి ఎన్నో దేశాల నాయకులకు స్ఫూర్తిగా నిలిచారని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని, దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరు దీన్ని ఖండించాలని వారు పిలుపునిచ్చారు.

## కెసిఆర్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే

**రామాయంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** కేసీఆర్ కాలనీ (డబుల్‌బెడ్ రూమ్) అభివృద్ధికి కృషి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పేర్కొన్నారు. సోమవారం రామాయంపేట డబుల్‌బెడ్‌రూమ్‌లో సీనియర్ జర్నలిస్ట్ డి.జి.శ్రీనివాసశర్మ గృహప్రవేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే విలేఖరులతో మాట్లాడారు. కేసీఆర్ కాలనీలో డబుల్‌బెడ్‌రూమ్‌లో సమస్యలను తీరుస్తానన్నారు. కాలనీవాసులు తమ కాలనీకి రోడ్డు సౌకర్యం లేక గత కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే అన్నారు. ఈ విషయమై పట్టణంలోని ప్రభుత్వ దవాఖాన నుండి కేసీఆర్ కమాన్ వరకు కోటి రూపాయలతో రోడ్డు సౌకర్యం దాంతోపాటు కాలనీలో 50 లక్షల రూపాయలతో సిసి రోడ్డుకు ఇప్పటికే నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం కేసీఆర్ వాలనీవాసులు ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసి, ఘనంగా శాలువాతో సత్కరించారు.

## అల్పాహారాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



హన్మంతాపూర్ పాఠశాలలో అల్పాహారాన్ని పరిశీలిస్తున్న అశోక్‌గౌడ్

**నర్సాపూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డు హన్మంతాపూర్‌లో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులకు అందిస్తున్న అల్పాహారాన్ని మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, మున్సిఫల్ కమీషనర్ జైత్‌రామ్‌నాయక్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం విధ్యార్థులను పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమయంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వెంట మున్సిపల్ కమీషనర్ జైత్‌రామ్‌నాయక్, ప్రదానోపాధ్యాయులు రాంచందర్‌నాయక్, ఉపాధ్యాయులు అభిలాష్ తదితరులున్నారు.

## గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసినవారిని అరెస్ట్ చేయాలి

**ఆర్యవైశ్య మహాసభ మెదక్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్త**

**నర్సాపూర్, ఫిబ్రవరి 27.ప్రభాతవార్త:** సిద్దిపేట మండలం బక్రి చెప్యాలా గ్రామంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడాన్ని మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బోర్లెపు శ్రీనివాస్‌గుప్త తీవ్రంగా ఖండించారు.ఇలాంటి చర్యలకు పాల్పడిన నీచులను గుర్తించి వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. జాతిపితగా గుర్తింపు పొందిన మహాత్మా గాంధీ శాంతి మార్గంలో పయనించి ఎన్నో దేశాల నాయకులకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దుండగులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈమేరకు ఈ సంఘటను ప్రతి ఒక్కరు ఖండించాలని ఆర్యవైశ్య మహాసభ మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌గుప్త తెలిపారు.

## పేద మహిళకు వెయిట్ మిషన్ అందజేత

**గజ్వేల్, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):** పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద పరిసరాలను శుభ్రంచేస్తూ జీవనం కొనసాగిస్తున్న పేద మహిళ వెంకటమ్మకు మంగళవారం ఆర్యవైశ్య యువ నాయకుడు నోముల మహేందర్ వెయిట్‌మిషన్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఆర్యవైశ్య నాయకులు నంగునూరి సత్యనారాయణ, అత్తెల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అని ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులు వారి బరువు చూసుకొని ఆ మహిళకు ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ, కైలాస ప్రశాంత్, ఉమేష్, వెంకటేష్, చంద్రశేఖర్, అంజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.